# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 378 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.25.05.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి




## ఢిల్లీలో హెూం మంత్రి అమిత్ షా నిమర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ సీఎం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలోని పరిస్థితుల గురించి చర్చించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు.


## ప్రధానికి, భారత సైన్యానికి సీఎం రేవంత్ అభినందనలు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

పాక్‌పై ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ప్రధాని మోదీకి, భారత సైన్యానికి సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు నీతి అయోగ్? సమావేశంలో సీఎం ప్రసంగించారు. 1971లో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాక్ ఓడించి, ఆ దేశాన్ని 2 ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. 2047 నాటికి మన దేశాన్ని సూపర్ పవర్ గా, No.1గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని స్వాగతించారు. 'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమని చెప్పారు.

## సీఎం చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 24

జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో పోలవరంపై చర్చించాను పోలవరాన్ని 2027లోపు పూర్తి చేసేలా ప్రణాళిక ఉంది ఎంత త్వరగా వీలైతే.. అంత త్వరగా పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. పోలవరం నాణ్యతలో రాజీపడం.. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి మళ్లీ రూ. 980 కోట్లు ఖర్చవుతోంది పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లు ఖర్చవుతుంది పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు కేంద్రం అనుమతి ఇవ్వగానే పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రారంభిస్తాం శాంతిభద్రతలపై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా సమీక్షించారు..అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కోరాం సానుకూలంగా స్పందించారు.

## తెలుగు చిత్రసీమలో ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం పట్ల కనీస కృతజ్ఞత లేదు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 24

సినిమా వాళ్లెవరూ వ్యక్తిగతంగా కలవడానికి రావద్దు కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అవుతున్నా తెలుగు సినీ సంఘాల ప్రతినిధులు రాష్ట్రముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారా? గత ప్రభుత్వం సినిమా రంగం వారిని, అగ్ర నటులను ఎలా ఛీత్కరించిందో మరిచిపోయారు, కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవు. సినీ సంఘాల ప్రతినిధులే రావాలి సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తాను - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## శంషాబాద్ విమానాశ్రయంలో విలేకరులతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24 నా కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి వెళ్లిన తర్వాత లేఖ లీక్ అయిందని హంగామా జరిగినట్లు తెలిసింది. రెండు వారాల క్రితం నేను కేసీఆర్ కు లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా లేఖ ద్వారా కేసీఆర్ కు అనేక సార్లు అభిప్రాయాలు చెప్పడం జరిగింది.. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని నేను ఇటీవలే చెప్పాను ఇప్పుడు లేఖ బహిర్గతం అవ్వడంతో ఏం జరుగుతున్నదోనని పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న వారు అనుకుంటున్న విషయాలు, దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటున్న విషయాలే చెప్పాను.. ఇందులో నాకు వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదు

## ఆదివారం 25వ తారీకు నుండి రోహిణి కార్తె ప్రారంభం

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

రేపటి నుండి రోహిణి కార్తే ప్రారంభం..రోహిణి కార్తె అంటే ఏంటీ..!? ఎండలు ఎందుకు ఎక్కువగా ఉంటాయి ? రోహిణి కార్తే వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోకండ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది.నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు.మాములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఏలా ఉ ంటుందో గమనిద్దాం. తేదీ. ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉ ంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు ,లి లిఉ క్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం ,మజ్జిగా , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివిఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది.-మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి , తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం ముఖ్యంగా సాటి జీవులైన పశు , పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి,మీకున్న గ్రహభాదలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది. వర్షాకాలం, శీతాకాలం ఎలాగైనా గడిపేయొచ్చు కానీ ఎండాకాలంలో వేడిని, ఉ క్కబోతను తట్టుకోవడం చాలా కష్టం. గత కొన్నేళ్లుగా వేసవి దెబ్బ మామూలుగా ఉండటం లేదు. ఉపరితల ఆవర్తనాల పుణ్యమా అని ఈ ఏడాది మాత్రం వేసవి నుంచి జాగ్రత్తగా గట్టెక్కేశాం. మేలో ఎండలు పీక్లో ఉంటాయి కానీ ఈ నెలలో సగభాగం వర్షాలతో గడిచిపోయింది. అందరికీ వరుణుడు రిలీఫ్ ఇచ్చినా రైతన్నలకు మాత్రం గోస మిగిల్చాడు. బిఅదే బాధాకరం




## నా తండ్రికి రాసిన లేఖ ఎలా బయటకు వచ్చింది ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

విదేశీ పర్యటన ముగిం చుకుని శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మె ల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భం గా ఆమె సంచలన వ్యాఖ్య లు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో వేడి పుట్టించారు. దేవుడు, దెయ్యాలు అంటూ పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు కవిత. కేసీఆర్ దేవుడు అన్న కవిత.. ఆయన చుట్టూ దెయ్యాలున్నాయి అంటూ బాంబు పేల్చారు. కేసీఆర్ కు రాసిన లేఖపైనా కవిత స్పందించారు. రెండు వారాల క్రితం కేసీఆర్ కు లేఖ రాశా. నా అభిప్రా యాలు లేఖ ద్వారా తెలి పాను కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయని మొన్న నే చెప్పా. నా వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పలేదు, నాకు పర్సనల్ అజెండా లేదు. కేసీఆర్ దేవుడు, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్ చుట్టూ ఉన్న వారి వల్లే నష్టం జరుగుతోంది. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బహిర్గతమైంది? అంతర్గత లేఖను ఎవరో బయటపెట్టారు. నేను రాసిన లేఖనే బయటకు వచ్చిందంటే పార్టీలో ఉన్న ఇతరుల పరిస్థితి ఏంటి? పార్టీలో ఏం జరుగుతుందో అందరూ ఆలోచించాల్సిన అసవరం ఉంది. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ బాగుపడుతుంది. బీజేపీ, కాంగ్రెస్ తెలంగాణను మోసం చేశాయి, నాశనం చేశాయి. బీఆర్ఎస్ లో ఏదో జరుగుతోందని, కేసీఆర్ ఆగమవుతున్నారని కాంగ్రెస్ సంబరపడుతోంది." అని కవిత అన్నారు. ఎమ్మెల్సీ కవిత అమెరికా నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో కవితకు ఘన స్వాగతం పలికారు జాగృతి నేతలు, అభిమా నులు. జై కవితక్క అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సామాజిక తెలంగాణ లక్ష్యంగా పని చేస్తున్న కవితక్కకు స్వాగతం అంటూ బ్యానర్లు ప్రదర్శిం చారు. కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హెూరెత్తించారు. కాగా, కవి తకు స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ నేతలు ఎవరూ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రాలేదు. ఎక్కడా బీఆర్ఎస్ జెండాలు కూడా కనిపించలేదు. తన రాక సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాలని జాగృతి కార్యకర్తలకు సందేశం పంపారు కవిత. శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీ జనసమీకరణకు ప్లాన్ చేశారామె. మరోవైపు కవిత లేఖపై బీజేపీ, కాంగ్రెస్ మాటల యుద్ధానికి దిగాయి. కవిత లేఖ డ్రామా అని బీజేపీ అంటుండగా.. బీఆర్ఎస్ లో లుకలుకలు బయటపడ్డాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ నేతలు అధికారికంగా ఇప్పటివరకు స్పందించలేదు.

## ప్రధానోపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలి:రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మి బాయి.



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ప్రధానోపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వ విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళు అన్నింటిని ఎదుర్కోవచ్చని రాష్ట్ర పరిశీలకులు శ్రీమతి విజయలక్ష్మి బాయి అన్నారు. గత ఐదు రోజులుగా కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడం, నాణ్యమైన విద్యను అందించడం, విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడం వంటివి కేవలం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి ఒక బృందస్ఫూర్తితో,నిబద్ధతతో పనిచేస్తే తప్పక సహకారం అవుతుందని సూచించారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల నిర్వహణలో అమలుపరుస్తూ, వనరులను సద్వినియోగం చేసుకుంటూ అన్ని రకాలుగా పాఠశాలను అభివృద్ధి చేస్తూ నాణ్యమైన విద్యను పిల్లలకు అందించడమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఇటీవల పిల్లలలో కొన్ని వింత ధోరణలు చూస్తున్నామని వాటిని అరికట్టాలంటే ప్రధాన ఉపాధ్యాయులు తల్లి తండ్రుల వంటి పాత్రలు పోషించాలని దాని ద్వారానే విద్యార్థులు అభివృద్ధి చెందుతారని అన్నారు. అనంతరం ఇదే ప్రాంగణంలో కొత్తగూడెం, లక్ష్మీదేవి పల్లి మండలాల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని కూడా సందర్శించారు. శిక్షణలో చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజు శేఖర్, ఎంఇఓ లు ప్రభు దయాల్, పెండేకట్ల కృష్ణయ్య,డిఆర్పీ లు ఆనందకుమార్, మీరా సాహెబ్, విజయబాబు, బాబూలాల్ పాల్గొన్నారు.

## యన్ సి సి విద్యార్థులను అభినందించిన భద్రాద్రి డిఇఓ



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఎనిమిదవ బాలికల బెటాలియన్ వరంగల్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 23 వరకు పిటిసి మామునూరు నందు జరిగిన యన్ సి సి క్యాంపులో డ్రిల్ టెస్ట్ మొదటి బహుమతి బాలురు విభాగం అకీల్ అహ్మద్,అమ్మాయిల విభాగంలో యం.సాయి ప్రియ,ఫైరింగ్ మొదటి బహుమతి సంజయ్, రెండవ బహుమతి ఆకీల్ అహ్మద్, క్విజ్ లో మొదటి బహుమతి జ్ఞానేశ్వర్ అండ్ టీమ్,800 మీటర్ల పరుగు పందెంలో తేజేంద్ర,రెండవ బహుమతి సాయి,ఈశ్వర్ లిఖిత్,200 మీటర్ల పరుగులో తేజేంద్ర, మురళీ కృష్ణ రెండవ బహుమతి,గడ్ ఆఫ్ హానర్ లో స్పెషల్ అప్పిరియన్స్ కేటగిరిలో మాధవ్,కార్తీక్ గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసి బాయ్ భారత పౌరులుగా తయారు చేయడం కృషి చేస్తున్న పాఠశాల హెచ్ఎం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఆదర్శవంతంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, యన్ సి సి అధికారి వీరు నాయక్,విద్యార్థులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసిన అశ్వాపురం నూతన తాసిల్దార్ కే రాజారావు



**మణుగూరు నివాస్ న్యూస్ మే 24**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు అశ్వాపురం తాసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని అందజేసిన అశ్వాపురం నూతన తాసిల్దార్ కే.రాజారావు రాజారావు కి శుభాకాంక్షలు తెలియజేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

## ఏసీబీకి చిక్కిన ముగ్గురు అవినీతి అధికారులు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24**

రాష్ట్రంలో వేరువేరు ప్రాంతాల్లో లంచాలు తీసుకుంటూ ముగ్గురు అధికారు లు శుక్రవారం అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. వీరిలో ఒకరు జిహెచ్ ఎంసి సికింద్రాబాద్ జోనల్ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్, కాగా.. మరొకరు కామారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఇంకొకరు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట ఇన్చార్జి ఎంపీడీవో ఉన్నారు. హైదరాబాద్ లోని బేగంపేటకు చెందిన వెంకటరావు నుంచి రెండు భవనాలకు సంబంధించిన నిర్మాణ అనుమతుల సర్టిఫికెట్ కోసం ఎనిమిది లక్షలకు బేరం కుదరగా.. మొదట విడతగా 4 లక్షల రూపాయలు ముట్ట చెప్పిన విఠల్ రావు మరో నాలుగు లక్షల కోసం డిమాండ్ చేయగా. బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో విఠల్ రావు, కార్యాలయంతో పాటు మేడిపల్లిలోని ఆయన నివాసం నల్లకుంటలోని ప్రైవేట్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు. విఠల్ రావు,నేరాన్ని అంగీకరించ డంతో అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారి శ్రీధర్ తెలిపారు.


## రూ. 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎస్.ఐ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24**

హైదరాబాద్ - జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో సౌండ్ పొల్యూషన్ కేసులో బ్యాండ్ బాజా వారి సామాగ్రి సీజ్ చేసిన పోలీసులు అయితే బ్యాండ్ సామాగ్రి తిరిగి ఇచ్చేందుకు రూ. 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎస్సై శంకర్.

## అక్రమంగా దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన పాకిస్తాన్ వ్యక్తిని హతమార్చిన భారత బీఎస్ఎఫ్ జవాన్లు



BSF

**PRESS RELEASE**

**BSF FOILS INFILTRATION ATTEMPT IN BANASKANTHA, GUJARAT**

BSF troops successfully neutralized a Pakistani intruder attempting to enter Indian territory in Banaskantha district, Gujarat, on May 23, 2025 during night.

Alert BSF troops spotted one suspicious person advancing towards border fence after crossing International Border. They challenged the intruder, but he continued to advance, prompting them to open fire. The intruder was neutralized on the spot.

Vishwa

**Public Relation Officer**
BSF Gujarat

Follow BSF Gujarat

Twitter @BSF_GUJARAT
Instagram @bsf_gujarat
Facebook @GUJARATBSF
You tube /BSF Gujarat

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24**

గుజరాత్ లోని బనస్కాంత జిల్లాలోని భారత్ - పాకిస్తాన్ బార్డర్ నుండి దేశంలోకి అక్రమంగా చొరబడేందుకు ప్రయత్నించిన పాకిస్తాన్ పౌరుడిని, ఈ నెల మే 23వ తేదీన హతమార్చినట్టు ప్రకటించిన బీఎస్ఎఫ్ ముందుకు వస్తే కాల్చేస్తామని చెప్పినా వినకుండా, ఫెన్సింగ్ వైపుకు దూసుకురావడంతో కాల్పులు జరిపామని ప్రకటనలో పేర్కొన్న బీఎస్ఎఫ్.

## కరస్గుత్తి వైన్స్ సిండికేట్ దందా..

**నివాస్ న్యూస్/ నారాయణఖేడ్..**




పాత స్టాకు కొత్త రేటు..-రోడ్డుపైనే తాగి పడుతున్న యువకులు.. -వైన్ షాప్ లో పనిచేస్తున్న బాల కార్మికులు నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కరస్ గుత్తి బార్డర్ కర్ణాటక సరిహద్దు కావడంతో, వైన్స్ షాప్ సిండికేట్ గా మారి. వైన్స్ షాప్ యాజమాన్యం, మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి ప్రతిరోజు వైన్స్ షాప్ నుంచి ఇష్టానుసారంగా మద్యం అమ్ముతున్నారు. క్వార్టర్ కు10నుంచి, ఆఫ్ 20, ఫుల్40 వరకు వైన్స్ యజమానులు బెల్టు షాపులు దగ్గర వసూలు చేస్తున్నారు. ఇక బెల్ట్ షాప్ యజమానులు, క్వార్టర్ కు 30 నుంచి 40 రూపాయలు, ఆఫ్ కు వచ్చేసి 60 నుంచి 80 రూపాయలు, ఫుల్ బాటిల్ కు వచ్చేసి 120 నుంచి 180 రూపాయలు వరకు సామాన్య ప్రజల దగ్గర ముక్కుపిండి మరి బెల్టు షాపు యజమానులు వసూలు చేస్తున్నారు. ఇంత తతంగం నడిచిన ఎక్సైంజ్ అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు. స్థానిక , ఎక్సేంజ్ పోలీసులు నెల నెల మామూలు వసూలు చేస్తున్నారు. లేదంటే కేసులు నమోదు చేస్తామని బెల్టు షాపుల దుకాణాల యజమానులకు బెదిరిస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద, మండలం, కరస్ గుత్తి వైన్స్ షాపు నుండి, నేరుగా బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తారు. కరస్ గుత్తి వైన్స్ షాప్, నారాయణఖేడ్ పరిధిలోనికి వస్తుంది. ఈ వైన్ షాప్లో బెల్టు షాపు దందా జోరుగా సాగుతుంది. వైన్స్ దుకాణంలో కొత్త స్టాకు మాత్రమే కొత్త రేట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ పాత బీర్లు తో పాటు మద్యాన్ని కొత్త ధర అమ్ముతున్నారు. ఇదేట్లా నీ వైన్ షాప్ అధికారులకు అడుగుతే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని బెదిరిస్తున్నారు. పాత స్టాకు కొత్త ధర ఎందుకు తీసుకుంటున్నవంటే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని వైన్ షాపు యజమానులు ఇష్టానుసారంగా బెదిరిస్తున్నారు. ఎక్సేంజ్ అధికారులకు ఇంత తెలిసినప్పుడు కూడా పట్టించుకోవడం లేదన్నారు. కొనసాగుతుంది. వైన్ షాపుల్లో బాల కార్మికులు పనిచేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. నారాయణఖేడ్ పట్టణం తో పాటు మండలాలలో ఎక్కడబడితే అక్కడ తాగినోళ్లకు తాగినంత గ్రామాలలో కోడి కూయక ముందే బెల్ట్ షాపులు తెరూసుకుంటున్నాయి. ఒకప్పుడు చాయి తాగే వ్యక్తులు దానికి బదులు మద్యం తాగుతున్నారు. మద్యం తాగి అనారోగ్యాలకు గురై యవ్వనం వయసులోని చిన్నబిన్నమవుతున్నారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులకు పట్టించుకున్న దాఖలు లేవు. మామూళ్ల మత్తులోనే ఎక్సైంజ్ అధికారులు ఉండడంతో మాకేమి భయం అంటూ బెల్టు షాప్ యజమానులు దర్జగ బెల్ట్ షాపులు నడుపుతున్నారు.

బెల్ట్ షాపు యజమానులతో కుమ్మక్కై దందాజోరుగాకొనసాగిస్తున్నారు. గ్రామాలో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకునే నాధుడే లేకపోయే, ప్రతిరోజు రోడ్డుపైన తాగి పడుతున్నారు. అయినా తాగిన మత్తులో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలని, ప్రజలు కోరుతున్నారు.

## అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపపు కలెక్టరు విజయేందర్ రెడ్డి....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:- అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దమర్రి, కేశవరంలో ధాన్య కొనుగొలు కేంద్రాలను అదనపపు కలెక్టరు పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలించి, అకాల వర్షాల నుండి అన్ని ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కొనుగోలును వేగవంతం చేయాలని,ధాన్యాన్ని రైస్ మిల్లులకు మారాలని, ఓపీఎంఎస్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ధాన్య కొనుగొలు కేంద్రాలకు వెంటనే అదనపు వాహనాలను అందించాలని వరి రవాణా కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై శాఖ డిఎం సుగుణ బాయి, డీసీఎస్ఓ, తహశీల్దార్, డీటీసీలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని 26.న ఛలో కలెక్టరేట్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లు వెంటనే విడుదల చేయాలని రోజు కూలి 600 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పు0జ నూర్ ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గడ్డం గోవింద్ డిమాండ్ చేశారు. శనివారం రోజు మాగనూరు మండల పరిధిలోని నేరడగం గ్రామంలో ఉపాధి పని ప్రదేశాలను పరిశీలించి వారితో మాట్లాడారు. రోజుకు 100 నుండి 150 రూ లకు మించి కూలీ పడడంలేదన్నారు , తమ కుటుంబాలను పోషించుకోవడం కష్టతరమని కూలీలు వారితో వాపోయారు కొలతలకు సంబంధం లేకుండా ఉపాధి కూలీ600/-రూ లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిదంగా సంవత్సరానికి 200రోజులు పనులు కల్పించి,ఉపాధి హామీ పథకానికి ఏటా 2లక్షల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చెశారు . పథకంలో కీలకంగా ఉన్న క్షేత్ర సహాయకుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని వీరికి కనీస వేతనం 26,000 అమలు చేయాలని, డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రమద భీమ 10 లక్షలు కల్పించాలని ఉపాధి హామీ పనిప్రదేశాల్లో కనీస సౌకర్యాలు మంచినీరు, నిడకోసం టెంటు కల్పించాలని కోరారు. ఉపాధి హామి పథకం లో పనిచేస్తున్న కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈడిగీ బాలరాజ్ గౌడ్, దేవేంద్రప్ప ఉప్పరి నారాయణ ,ఈ కవిత ఈడిగి బుడ్డమ్మ నాగమ్మ దాసరి యశోద,ముష్టి శ్రీదేవి ఉప్పరి లక్ష్మి ,ఇంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి.

**పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా**




నివాస్ న్యూస్ ప్రతినిధి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు నియంత్రణ చట్టం తేవాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం.పి.డి.ఎస్.యు.తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కాంపాటీ పృథ్వీ, అనిల్ సాయిబోలాలు మాట్లాడుతూ పాలకవర్గాలు విద్యారం గాన్ని వ్యాపారమయంగా మార్చడంతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అడ్డు అదుపు లేకుండా ఫీజుల దోపిడీకిపాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వవిద్యాసంస్థలలో ప్రభుత్వాలు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో విధిలేని పరిస్థితులలో ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తుంటే లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్య తరగతి వర్గాలను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ప్రభుత్వాలు పేదలకు కనీసం ఉచితంగా నాణ్యమైన, సమాన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమ య్యాయని తెలిపారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు తలొగ్గి ప్రతి సంవత్సరం విచ్చలవిడిగా ఫీజుల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వామే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దారుణమన్నారు. ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న దళిత,గిరిజన, బడుగు, బలహీన పేద విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని, విద్య హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలల మూసివేతలను విరమించు కోవాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యుఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తునఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు,నరేందర్,ఎర్ర అఖిల్ కుమార్, కర్క గణేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు వి.వెంకటేష్, సురేష్,రాష్ట్ర కమిటీ సభ్యులు అజయ్, అంగిడి కుమార్, నరేష్, చైతన్య, మధు, సీతారాం, నరేందర్, లక్ష్మణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది-కేటీఆర్




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

మా నాయకుడికి ఎవరైనా ఉత్తరాలు రాయొచ్చు-కేటీఆర్ అంతర్గత విషయాలు బయట మాట్లాడకపోతే మంచిది-కేటీఆర్ పార్టీలో అందరం కార్యకర్తలమే.. అందరూ సమానమే-కేటీఆర్ తెలంగాణకు పట్టిన దెయ్యం రేవంత్‌రెడ్డే-కేటీఆర్ తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్-కేటీఆర్ ఆ దెయ్యాన్ని, శనిని వదిలించడమే మా పని-కేటీఆర్ మా పార్టీలో రేవంత్ కోవర్టులు ఉండొచ్చు-కేటీఆర్


# రేపు కుప్పంలో సీఎం చంద్రబాబు గృహప్రవేశం.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 24

శాంతిపురం మండలం శివపురం దగ్గర కొత్త గృహనిర్మాణం. కుటుంబసభ్యులతో కలిసి గృహప్రవేశం చేయనున్న చంద్రబాబు. కుప్పం నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు దంపతుల ఆహ్వానం.

# సుప్రీంకోర్టు కొలీజియంలోకి ప్రవేశించనున్న జస్టిస్ బివి నాగరత్న





ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

జస్టిస్ బివి నాగరత్న మే 25 నుండి సుప్రీంకోర్టు కొలీజియంలో భాగమవుతారు, ప్రస్తుత కొలీజియం సభ్యులలో ఒకరైన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా పదవీ విరమణ చేసిన కారణంగా కొలీజియంలో ఒక స్థానం ఖాళీ అయింది. సుప్రీంకోర్టులో ఐదుగురు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొలీజియం, సుప్రీంకోర్టుకు న్యాయమూర్తులను నియమించడంతో పాటు హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలపై నిర్ణయం తీసుకునే బాధ్యతను కలిగి ఉంటుంది. హైకోర్టులకు న్యాయమూర్తుల నియామకంపై ముగ్గురు సీనియర్ న్యాయమూర్తులు నిర్ణయాలు తీసుకుంటారు.

# బకాయిలు రాబట్టేందుకు స్పెషల్ డ్రైవ్

మార్కాపురం : ప్రకాశం జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖలో వినియోగదారుల నుంచి పేరుకుపోయిన బకాయిలు రాబట్టేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు ఆ శాఖ ఎస్ఐ కె వెంకటేశ్వర్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రూ.600 కోట్ల మేర బకాయిలు ఉన్నాయన్నారు. ఇందులో వెలిగొండ ప్రాజెక్టు నుంచి రూ.97 కోట్ల మేర రావాల్సి ఉందన్నారు. ఇతర ప్రభుత్వ రంగ కార్యాలయాల నుంచి పెద్దఎత్తున బకాయిలు పేరుకుపోయినట్లు చెప్పారు.


# కడపలో జరిగే మహానాడు ఏర్పాట్లను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 24

ఉమ్మడి కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జులు మరియు ముఖ్య నాయకులతో సమీక్షా భేటీ నిర్వహించారు మహానాడు విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులన్నీ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చిన పల్లా శ్రీనివాసరావు. కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపేలా, ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు ఉండాలని సూచన

# గుజరాత్ లో మరో పాకిస్తాన్ కూడా చారి పోలీసులు చిక్కాడు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

గుజరాత్‌లో మరో పాకిస్తాన్ గూఢచారి పోలీసులకు చిక్కాడు. భారత వైమానిక దళం (IAF), సరిహద్దు భద్రతా దళం (BSF) కు సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్తాన్ ఏజెంట్ తో పంచుకున్నందుకు కచ్ ప్రాంతానికి చెందిన సహదేవ్ సింగ్ గోహిల్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# ఏపీలో యథావిధిగా డీఎస్సీ షెడ్యూల్ సుప్రీంకోర్టు స్పష్టం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన ఆరుగురు అభ్యర్థులు అభ్యర్థులు లేవనెత్తిన అంశంలో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం ఈ మేరకు టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ.

# బైక్‌ను ఢీకొట్టిన లారీ ఒకరు మృతి



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 24

తెలంగాణ వరంగల్ జిల్లా నల్లబెల్లి(M)లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. హనుమకొండ(D) ఆత్మకూరు(M) సీతారాంపురం గ్రామానికి చెందిన బూస కుమార్ (35) పెండ్లి రాజులు శనివారం బైక్‌పై నల్లబెల్లి మండలంలోని వల్ల నరసయ్య పల్లి గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్తున్నారు. ఈ క్రమంలో వల్లే నరసయ్య పల్లి క్రాస్ వద్ద వీరి బైక్‌ను వెనుక నుండి లారీ ఢీ కొట్టింది. దీంతో కుమార్ స్పాట్‌లోనే చనిపోగా.రాజుకు తీవ్రగాయాలుకావడంతో ఆసుపత్రికి తరలించారు.

# గిరిజనులకు అండగా ఉంటా

నివాస్ న్యూస్ ప్రతినిధి

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండల పరిధిలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల గిరిజన గూడేల్లో ఐటిడిఎ పిఓ కె వెంకట శివ ప్రసాద్ శుక్రవారం పర్యటించారు. ప్రభుత్వపరంగా గిరిజనులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తొలుత మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలోని అంకమ్మ చెంచుగూడెంలో కుడుముల అంకన్న అనే రైతు యొక్క మామిడి తోటలో ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేసిన జియో ఫెన్సింగ్‌ను పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం అటవీ ప్రాంతంలో గల పాలుట్ల వెళ్లే మార్గంలో గల నారితడికల గూడెంలో నివసిస్తున్నటువంటి చెంచు గిరిజనులను, వారి అటవీ ఉత్పత్తులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలను పరామర్శించారు. వారి చదువుపై ఆరా తీశారు. అక్కడినుంచి కొంతకాలంగా సోలార్ మోటార్ చెడిపోయి నీటికి ఇబ్బంది పడుతున్న పొన్నలబైలు గూడెం చేరుకొని చెడిపోయిన మోటారును పరిశీలించి వెంటనే రిపేరు చేయించి నీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# పంజాబీ రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

పంజాబ్ రాష్ట్రం ఓ వినూత్న నిర్ణయం తీసుకుంది, పంజాబ్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు భాష బోధనను ప్రారంభించ నుంది, ఈ నెల 26వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు అక్కడి ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిభిరాలను నిర్వహించ నుంది. విద్యార్థులకు కొత్త భార తీయ భాషలో ప్రాథమిక సంభాషణా నైపుణ్యాలను పొందడంలో సహాయపడ టానికి ఈ క్లాసులను నిర్వహించనుంది. ఇందులో తెలుగు భాషపై వేసవి శిబిరాల్లో విద్యార్థులకు బోధించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే వేసవి శిబిరాల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొంటారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఈ శిబిరాలు కొనసాగుతాయి. 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను మూడు గ్రూపులుగా విభజించి మూడు గంటల పాటు తెలుగు బోధించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. పంజాబ్ ప్రభుత్వం నిర్ణ యాన్ని కొందరు అభినం దిస్తుండగా.. కొందరు వ్యతిరేకిస్తున్నారు. పంజాబ్ లోని డెమోక్రటిక్ టీచర్స్ ఫ్రంట్ (DTF) ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టింది. రాష్ట్రంలో ఎక్కువ మంది విద్యార్థులు పంజాబీని మాతృభాషగా కలిగి ఉన్నప్పటికీ.. 12వ తరగతిలో



3,800 మందికిపైగా విద్యార్థులు, 10వ తరగతిలో 1571 మంది విద్యార్థులు జనరల్ పంజాబీలో మొదటి భాషగా ఉత్తీర్ణులు కాలేదని పేర్కొంది. ఈ క్రమంలో మూడు భాషల విధానాన్ని విచ్ఛిన్నం చేస్తూ తెలుగును నాల్గో భాషగా ప్రవేశపెట్టా లన్న ప్రభుత్వ ఆలోచనను డీటీఎఫ్ తప్పుబడుతుంది.

# ఆమె ప్లెక్సీల్లో డిఫరెంట్ కలర్

**అందులో కనిపించని కేసీఆర్ ఫొటో**

**బీసీలే ఎజెండాగా ముందుకెళ్తారా?**

**మీడియా, పొలిటికల్ సర్కిల్స్? లో హాట్ టాపిక్**




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నాని ప్రచారం జరుగుతోంది. అమెరికా పర్యటన ముగించుకొని నిన్న శంషాబాద్ వచ్చిన కవితకు స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ నేతలెవరూ రాలేదు. కానీ భారత జాగృతి కార్యకర్తలు, ఆమె అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా డిఫరెంట్ కలర్ తో కూడిన భారీ ఫెక్సీని వారు ప్రదర్శించారు. బ్లూ కలర్ లో సామాజిక న్యాయానికి సంకేతంగా ఈ ప్లెక్సీ ఉంది. అదే సమయంలో సామాజిక తెలంగాణ సారథిగా కవితను పేర్కొంటూ వందల సంఖ్యలో ప్లెక్సీలను కూడా ప్రదర్శించారు. గత కొంత కాలంగా బీసీ ఎజెండాతో కవిత పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సమయంలోనూ తన వివరాలు ఇచ్చారు. అదే సమయంలో కులాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి.. తన ఇంట్లోనే వారి సాదక బాధకాలు తెలుసుకున్నారు. ఇటీవల మేడే సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదేండ్లు బీఆర్ఎస్ పాలన చేసినా సామాజిక తెలంగాణ సాధించలేక పోయామంటూ సొంత పార్టీపైనే విమర్శలు ఎక్కు పెట్టారు. ఇవన్నీ చూస్తుంటే ఆమె పార్టీ పెట్టేందుకు చాలా కాలం నుంచి ప్రిపేర్ అవుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఓటమి కారణాలను స్పష్టంగా ఎత్తి చూపిన కవిత.. ఈ మేరకు పార్టీ చీఫ్?, తన తండ్రి కేసీఆర్ కు లేఖ రాయడం.. ఆ లేఖ కాస్తా ఆమె హైదరాబాద్ కు వచ్చే ముందు రోజే వైరల్ కావడం.. ఆమె ఫ్లయిట్ దిగి వస్తుండగానే 'సామాజిక తెలంగాణ సారథి కవిత' అనే భారీ ఫ్లెక్సీతో అభిమానులు రావడం.. వందల సంఖ్యలో ప్లకార్డులు కనిపించడం.. ఇవన్నీ చూస్తుంటే ముందు చూపుతో ఆర్గనైజ్డ్ గానే చేశారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఎక్కడ కూడా గులాబీ బాస్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఫొటోలు కనిపిచలేదు. కేవలం కవిత ఫొటోలతో కూడిన ప్లకార్డులు దర్శనమిచ్చాయి. ఆ ప్లకార్డుల్లో టీమ్ కవితక్క అని ఉంది.

కారు జోరు తగ్గిందని..

పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రాభవం కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. ఆ పార్టీకి 39 స్థానాలు వచ్చాయి. అందునా కంటోన్మెంట్ స్థానం నుంచి గెలిచిన లాస్య నందిత మృతి చెందడంతో ఉప ఎన్నిక రాగా ఆ స్థానం కాస్తా కాంగ్రెస్ వశమైంది. ఉన్న 38 స్థానాల్లో పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బలం కాస్తా 28కి చేరింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయింది. ఒక్కటంటే ఒక్క స్థానంలోనూ గెలుపొందలేదు.

తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం అభ్యర్థులను కూడా నిలబెట్టలేదు. ఈ క్రమంలో పార్టీ కేడర్ లో నైరాశ్యం అలుముకుంది. సోషల్ మీడియాలో కాంగ్రెస్ పై ట్రోలింగ్స్ చేస్తున్నా.. పార్టీ భవిష్యత్ పై ఆశలు సన్నగిల్లుతున్నాయి. పార్టీ చీఫ్ కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితమయ్యారు. ఆయనను, మాజీ మంత్రి హరీశ్ రావును కాళేశ్వరం కేసు చుట్టుముట్టింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఫార్ములా ఈ రేసింగ్ కేసు వెంటాడుతోంది. ఈ తరుణంలో పార్టీకి పునర్వైభవం కష్టతరంగా మారింది.

తెరపైకి తమిళనాడు తరహా పాలిటిక్సా!?

తమిళనాడు తరహా రాజకీయాలకు తెలంగాణ కేంద్ర బిందువు కాబోతోందా..? అన్న చర్చ మొదలైంది. అక్కడ ద్రవిడ పేరుతోనే రెండు పార్టీలున్నాయి. ఒకటి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే, మరొకటి దివంగత జయలలిత సారథ్యం వహించిన ఏఐఏ డీఎంకే.. ఇక్కడ కూడా అదే ఫార్ములాను కేసీఆర్ తెరవెనుక నుంచి ప్లాన్ చేస్తున్నారా..? అనే చర్చ మొదలైంది. బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా జాతీయ పార్టీలకు చెక్ పెట్టేందుకే కేసీఆరే పార్టీ పెట్టిస్తున్నారా? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

కవిత పార్టీ విజయం.. పరాజయం మాట అటుంచితే బీసీ ఎజెండాతో ముందుకు వెళ్లి ఓట్లు చీల్చడం ద్వారా బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తేవలన్న ప్లాన్ ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీసీలు, మహిళల ఓటు బ్యాంకునే ఆమె లక్ష్యం చేసుకోవచ్చనే వాదన బలంగా వినిపిస్తోంది. కవిత ఈ ఆపరేషన్ లో సక్సెస్ అయితే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే వాదన కూడా ఉంది.

# ఈ ఏడాది మంచి వర్షపాతం ఇక వారి పంట పండినట్లే.

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24


రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక.. దేశవ్యాప్తంగా ఈసారి విభిన్న వాతావరణం కనిపిస్తుంది. ఎండలు మండిపోయే మే నెలలో ఈసారి భారీ వర్షాలు కురిసి వాన కాలం వచ్చేసిందా అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

రెండు రోజుల క్రితం తెలుగు రాష్ట్రాల్లో కుండపోత వర్షం కురిసింది. అటు కర్ణాటకలో కూడా భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు కీలక ప్రకటన చేశారు. రైతులకు ఇది భారీ శుభవార్త అనే చెప్పవచ్చు. పైగా 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే ఇలా జరిగిందని అధికారులు చెబుతున్నారు. ఆ వివరాలు..

అన్నదాతలకు వాతావరణ శాఖ అధికారులు శుభవార్త చెప్పారు. ఎందుకంటే ఈసారి రుతుపవనాలు త్వరగా వచ్చేస్తున్నాయి. రాబోయే 24 గంటల్లో రుతుపవనాలు కేరళకు చేరుకోనున్నాయి అని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అంటే అనుకున్న సమయానికి వారం ముందే రుతుపవనాలు పలకరించనున్నాయి. దాదాపు 16 ఏళ్ల తర్వాత రుతుపవనాలు త్వరగా రావడం మళ్లీ ఇప్పుడే. చివరిసారిగా 2009, 2001లో రుతుపవనాలు కేరళను త్వరగా పలకరించాయి. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత ఈ ఏడాది త్వరగా పలకరించనున్నాయి.

మరో 24గంటల్లో కేరళకు రుతుపవనాలు

సాధారణంగా ప్రతి ఏటా జూన్ 1 లేదా తొలివారంలో రుతుపవనాలు కేరళను పలకరిస్తాయి. ఆ తర్వాత అవి మిగతా ప్రాంతాలకు విస్తరిస్తాయి. అయితే ఇందుకు భిన్నంగా సుమారు 107 ఏళ్ల క్రితం అనగా.. 1918లో, మే 11న రుతుపవనాలు కేరళను పలకరించాయి. ఇంత తొందరగా కేరళను



రుతుపవనాలు పలకరించిన సంవత్సరం ఇదే. మళ్లీ ఎప్పుడు ఈ సీన్ రిపీట్ కాలేదు.

అయితే 2001, 2009లో మాత్రం సాధరణానికి భిన్నంగా వారం రోజుల ముందుగానే అంటే మే 24, 25 తేదీల్లో రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. మళ్లీ ఈ ఏడాది ఇదే సీన్ రిపీట్ కానుంది. ఈ క్రమంలో రాబోయే 2-3 రోజుల్లో కేరళలో రుతుపవనాలు ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారతీయ వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సంవత్సరం మే 27 వరకు రుతుపవనాలు కేరళను తాకుతాయని ఐఎండీ ఒక ప్రకటనలో తెలిపింది.

గత సంవత్సరం, రుతుపవనాలు మే 30న కేరళను తాకాయి. మరోవైపు, కేరళలో రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించిన రికార్డు 1972లో నమోదైంది, ఆ సమయంలో జూన్ 18న రుతుపవన వర్షాలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది అనగా 2025లో గతేడాదితో పోలిస్తే.. ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే పలకరించడం అన్నదాతలకు కలిసి వచ్చే అంశం అంటున్నారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పోటెత్తిన భక్తులు



**భూపాల్ పల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 24**

ఎల్లుండితో ముగియనున్న కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలు. పుష్కరాలకు భారీగా తరలివస్తున్న భక్తులు.. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్య స్నానాలు.

# తగ్గించిన మెట్రో ఛార్జీలు నేటి నుంచి అమలు

HYDERABAD METRO RAIL'S
REVISED FARE CHART WITH 10% DISCOUNT

The revised **Hyderabad Metro Rail Fare Chart – Fare Zone Wise** is as below:

| Fare Zone | Revised FFC Recommended Fare Zone (in Kms) | Fare After Discount (INR)* |
|---|---|---|
| 1 | Up to 2 | 11.00 |
| 2 | More than 2 up to 4 | 17.00 |
| 3 | More than 4 up to 6 | 28.00 |
| 4 | More than 6 up to 9 | 37.00 |
| 5 | More than 9 up to 12 | 47.00 |
| 6 | More than 12 up to 15 | 51.00 |
| 7 | More than 15 up to 18 | 56.00 |
| 8 | More than 18 up to 21 | 61.00 |
| 9 | More than 21 up to 24 | 65.00 |
| 10 | More than 24 | 69.00 |

* Decimals rounded off to the nearest rupee.

**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 24**

నేటి నుంచి అమలులోకి మెట్రోరైలు కొత్త చార్జీలు కనిష్ఠంగా రూ. 12, గరిష్ఠంగా రూ. 75 ధరలు పెంచిన ధరలపై 10శాతం డిస్కౌంట్ ప్రకటించిన మెట్రో

# థియేటర్ల బంద్ నిర్ణయం పై విచారణకు ఆదేశం



**అమరావతి నివాస్ న్యూస్ మే 24**

ఏపీలో జూన్1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారనే విషయంపై విచారణ చేపట్టాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శికి సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని దిశానిర్దేశం చేశారు. హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఓ నలుగురు ఒత్తిడి చేస్తున్నారనే వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై మంత్రి స్పందించారు.

# ఎంపీ కడియం కావ్య ను రాష్ట్ర మహాసభకు ఆహ్వానిస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జర్నలిస్ట్ బృందం...



**హనుమకొండ జిల్లా:మే, 24 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ ఈనెల 30న జరిగే ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభకు ఎంపీ కడియం కావ్య ను ఆహ్వానించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా రాజు నాయక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ నాయక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్ నాయక్, జిల్లా నాయకులు, భూక్య శ్రవణ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీకి తీవ్ర అస్వస్థత

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి: ఏపీ వైసీపీ నేత వలభనేని వంశీకి తీవ్ర అస్వస్థతకి గురైయ్యారు. ఊపిరి తీసుకోవటం ఇబ్బంది పడటంతో పోలీస్ లు కంకిపాడు పోలీస్ స్టేషన్ నుండి ఆసుపత్రికి తరలించారు. కంకిపాడు ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహింస్తున్నారు. పోలీస్ స్టేషన్ లో వంశీ వాంతులు చేసుకోవడంతో పోలీసులు గుర్తించి ఆసుపత్రికి తరలిచారు.

# 4న ప్రజావంచన దినం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయనగరం టౌన్ : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని, ఉచిత బస్సు పథకం విధివిధానాలు వెల్లడించాలని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రజలకిచ్చిన హామీలను టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేయనందున జూన్ నాలుగున ప్రజావంచన దినంగా పాటిస్తున్నామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, పథకాల అమలు తీరు, టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు గురించి, ప్రజలను ఎలా మోసం చూస్తున్నారో మూడు రోజుల క్రితం మీడియా సమావేశంలో తమ పార్టీ అధ్యక్షులు జగన్ వివరించారన్నారు. ఆయన లేవనెత్తిన అంశాలు గురించి సమాధానం ఎందుకు చెప్పకుండా సంబంధం లేని విషయాలపై మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడిపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మద్యం విషయంలో రేట్లు వ్యత్యాసం ఉందని, దాని గురించి టిడిపి నాయకులెవరూ సమాధానం ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని విమర్శించారు. దేశ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా ఏప్రిల్, మే నెలల ఉపాధి వేతనాలు కార్మికులకు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. పొగాకు, ధాన్యం, టమోటా, మామిడి పంటలకు గిట్టు బాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విశాఖ రుషికొండపై ఉన్న భవనాలను మానసిక ఆస్పత్రికి ఇవ్వాలని అశోక్ గజపతి రాజు చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు అశోక్ గజపతిరాజు మైండ్‌సెట్‌కు ఆ వ్యాఖ్యలు నిదర్శనమని విమర్శించారు.

# రికార్డులను తిరగరాసేలా యోగా డే వేడుకలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా జూన్ 21న విశాఖ వేదికగా తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించాలని, గత రికార్డులను తిరగరాసేలా విజయవంతం చేయాలని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత నిర్దేశించారు. విశాఖ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా యోగా డేలో భాగస్వామ్యం కావాలని కోరారు. యోగా డే ఏర్పాట్లపై విశాఖ కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శనివారం జరిగిన సమన్వయ కమిటీ సమావేశానికి మంత్రులు హాజరై వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. తొలుత కలెక్టర్ మాట్లాడుతూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించాలంటే భాగస్వాములంతా ఒకే వేదికపై కొనసాగాలని, కనెక్టవిటీ తెగిపోకూడదని స్పష్టం చేశారు. ఆర్‌కె బీచ్ కాళీమాత టెంపుల్ నుంచి భీమిలి వరకు సుమారు 26.5 కిలోమీటర్ల మేర కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రధాన వేదిక కాళీమాత టెంపుల్ నుంచి వైఎంసిఎ వరకు ఉంటుందని, ఇక్కడ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రులు సూచించారు.

బీచ్ రోడ్డులో యోగాసనాలు

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా విశాఖ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం శనివారం ఉదయం సాగర తీరంలో ప్రారంభమైంది. మంత్రులు అనిత, బాల వీరాంజనేయ స్వామి, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పలు శాఖల అధికారులు ఆర్‌కె బీచ్ రోడ్డులో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ యోగా ఆరోగ్యాన్ని చేకూరుస్తుందన్నారు.

# తిరుమలలో పారదర్శకంగా సాంకేతిక సేవలు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తిరుపతి బ్యూరో : టిటిడిలో మరింత పారదర్శకంగా సాంకేతిక సేవలను అమలు చేయనున్నట్లు ఇఒ జె.శ్యామలరావు వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శనివారం జెఇఒ వెంకన్నచౌదరితో కలిసి డయల్ యువర్ ఇఒ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 35 మంది యాత్రికులు అడిగిన పలు ప్రశ్నలకు ఇఒ సమాధానమిచ్చారు. టిటిడి అందిస్తున్న సౌకర్యాలు, చేపట్టిన సంస్కరణలను పలువురు యాత్రికులు అభినందించారు. త్వరలో టిటిడి నేత్రదాన ట్రస్టు ఏర్పాటుపై అరవింద్ కంటి ఆస్పత్రితో చర్చలు జరుపుతున్నామని కావలి నుంచి ఓ యాత్రికుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇఒ వెల్లడించారు.

# మందుబాబులకు అడ్డాగా మారిన ఆ దేవస్థానం







**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 24**

కావలి పలనాడు జ్యోతి కావలి నియోజకవర్గం బోగోలు మండలం కొండ బిట్రగుంట లో వెలిసి ఉన్న ప్రసిద్ధ ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉంది ప్రతి శనివారం వేల సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు ఆధ్యాత్మిక ఆలయ ప్రాంగణంలో మరియు కొండ పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయాలలో మందుబాబులకు నిలయంగా మారడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి పార్టీ పట్టనట్లు ఉండడంతో ఈ తంతు సాగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. పోలీసులు రాత్రి సమయాల్లో మద్యం సేవిస్తున్న మందుబాబుల ఆగడాలను అరికట్టి భక్తుల మనోభావాలను కాపాడాల్సి ఉంది.

# అటవీశాఖ మరియు పంచాయతీ రాజ్ శాఖ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్





**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 24**

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో అటవీ శాఖ మంత్రి. కొండ సురేఖ మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క నిర్వహించిన ఉమ్మడి అదిలాబాద్ మరియు వరంగల్ జిల్లాలలో పంచాయితీ రాజ్ శాఖ పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై మరియు అటవీ శాఖ అనుమతుల విషయమై అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధి, రహదారి నిర్మాణాలు, తాగునీటి ప్రాజెక్టులు వంటి అంశాలపై చర్చించబడింది. అటవీ అనుమతుల ప్రక్రియ వేగవంతం చేసి ప్రజలకు గడిచినకాలం లో ఎదురైన ఇబ్బందుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఈ సమావేశం లో పాల్గొని సిర్పూర్ నియోజక వర్గం లో అటవీ శాఖ అనుమతులు రాని రహ దారులు మరియు వంతెనల అనుమతుల గురించి చర్చించి వాటిని త్వరగా పరిష్కరించాలని కొరకు ఈ సమావేశం లో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ , పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఈ రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏలు, సీసీఎఫ్, డీఎఫ్ఓలు,ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అనంతపురం : తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన టిడిపి ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతర నాయకులపై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్‌పి చైర్‌పర్సన్ గిరిజమ్మ కోరారు. ఈ మేరకు వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య, వైసిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డితో కలిసి శనివారం అడిషనల్ ఎస్‌పి రమణమూర్తికి ఫిర్యాదు అందజేశారు. అనంతరం మీడియాతో గిరిజమ్మ మాట్లాడుతూ.. ఈ నెల 21న ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా మడకశిర, కళ్యాణదుర్గం, అనంతపురం ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్‌లు అనుమతి లేకుండా ఛాంబర్‌లోకి వచ్చి తన పట్ల, అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో తన కార్యాలయంలో ఉందన్న సాకుతో అకారణంగా తన పట్ల ముగ్గురు ఎమ్మెల్యేలు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అనంతపురం : ప్రతి ఒక్కరూ యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సాధమని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మాణిక్యరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్రలో భాగంగా శనివారం స్థానిక మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన యోగా తరగతులను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఇందులో భాగంగా రేడియాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని, యోగా మాస్టర్ ట్రైనర్ డాక్టర్ రిచారెడ్డి పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులతో యోగాసనాలను వేయించారు. అనంతరం మాణిక్యరావు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి భారతదేశంలోనే ప్రారంభమైన పతంజలి మహర్షి రచించిన యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం అందరికీ లభిస్తుందన్నారు. అందుకే అనారోగ్యం పాలవకుండా రోజూ క్రమం తప్పకుండా గంటపాటు యోగా అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేడియాలజీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ సురేష్, అనాటమీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఉమామహేశ్వరరావు, ఫోరెన్సిక్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్లు పద్మ శ్రావణి, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ నీరజ, డాక్టర్ కనపర్తి స్వాతి, డాక్టర్ జగదీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహనాయక్, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఇరిగేషన్ కార్యాలయం

బొబ్బిలి : **నివాస్ న్యూస్ ప్రతినిధి** బొబ్బిలి ఇరిగేషన్ కార్యాలయం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుంది. ఇరిగేషన్ రికార్డులను భద్ర పరుచుకునే రూమ్ ఇరిగేషన్ కార్యాలయం మేడపై ఉంది. మేడపై ఉన్న రూములో ఇరిగేషన్ సూపరింటెండెంట్ సురేష్ నిత్యం మద్యం సేవిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. డ్యూటీ సమయంలో రికార్డు రూములో మద్యం సేవించడంతో తోటి ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సూపరింటెండెంట్ తప్పులను ప్రశ్నిస్తే భయపెడుతున్నారని ఉద్యోగులు గుసగుసలు ఆడుతున్నారు. సూపరింటెండెంట్ సురేష్ మద్యం తాగితే అక్కడ పని చేస్తున్న ఉద్యోగులే మద్యం తాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి. మద్యం తాగేందుకు ఏర్పాట్లు చేయకపోతే వేదిస్తారని కొంతమంది ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రికార్డు రూమును బార్ షాపుల మార్చివేసి గ్లాసులు, వాటర్ బాటిల్స్, మద్యం అక్కడ పని చేస్తున్న ఉద్యోగులే సరఫరా చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

# పంచాయితీ వర్కర్స్ బకాయి వే త నాలు వెంటనే చెల్లించాలి

రాజమహేంద్రవరం జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి మే 24, దివాన్ చెరువు పంచాయితీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ )అనుభందం యూనియన్ అధ్యక్షులు అక్కిరెడ్డి గణపతి అధ్యక్షతన దివాన్ చెరువు సీఐటీయూ ఆఫీసు నందు సమావేశం జరిగింది,ఈ సమా వేశం లోసీఐటీయూ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి బి. వి.ఎన్.పూర్ణిమ రాజు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులమార్చి,ఏప్రిల్ రెండు నెలల వేతనాలు ఇవ్వకుండా ఉండటం చాలా దారుణం అని వెంటనే మీ నెల జీతం తో కలిపి3 నెలల జీతం జూన్ 1 వ తేదీన చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయితీ పారిశుధ్య కార్మికులు గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరికి ఈ ఎస్ ఐ,సౌకర్యం లేకపోవడం చాలాబాధాకరం అని,కనీస వేతనాలు కల్పించాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని,అందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, లీ వు ,సౌకర్యాలు కల్పించాలని,పని లో కి జోళ్ళు,కొబ్బరినూనె,సబ్బులు ,గ్లౌస్ లు ,వర్షాకాలం రైన్ కోట్లు ఇవ్వాలని,తుక్కు ట్రాక్టర్లు పాడై పోయి కార్మికులకు కాళ్ళకు గాయాలు అయ్యి ప్రాణ పా య స్థికి చేరుకున్న వైద్యసహాయం అందించక పోవడం అన్యాయమని వేమగిరి పెద్ద రాంబాబుకు వైద్యాఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమా



వేశం లో యూనియన్ నాయకులు తాళ్ళ పూడి మంగా,వెమగిరి సతీష్, మల్లరపువసంతాలు,నీలపుగౌరీ,మందపల్లి విజయ్,గాలంకి లాజర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి ) మే 24, వైద్యం ఖర్చుల రీఎంబర్స్ మెంట్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జీ చేసుకున్న వారికి వచ్చిన చెక్కులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పంపిణీ చేశారు.కొత్తపేట మండలం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ చెక్కులు అందుకున్న వారిలో

1. తుమ్మలపల్లి నాగేంద్ర ప్రసాద్, అంకంపాలెం - 45000/-
2. మండపాక సూర్య శేష వెంకట దుర్గా సత్య సుబ్బారావు,ఆత్రేయపురం - 149040/-
3. జిత్తుగ శ్రీనివాసు, నార్కెడిమిల్లి - 43961/-
4. ఉండవల్లి వెంకట సాయి నవీన్, పేరవరం - 307708/-
5. కర్రీ భూమలక్ష్మి బేబీ బాయ్, LOC వాడపల్లి - 500000/-
6. బుడ్డిగ నాగు, వద్దిపర్రు - 55441/-
7. బుడ్డిగా కవిత మగ శిశువు, LOC వద్దిపర్రు - 225000/-
8. బొక్క కావమ్మ, దేవరపల్లి - 41200/-
9. బర్రె చిన సత్యనారాయణ, గోపాలపురం - 51311/-
10. నులి విజయదుర్గా, గోపాలపురం - 130000/-
11. కొండెపర్తి దుర్గా శశిధర్, LOC పొడగట్లపల్లి - 100000/-
12. దండు కాశీ విశ్వనాధ రాజు, వెదిరేశ్వరం - 73018/-
13. చొల్లంగి పుణ్యవతి, కొత్తపేట - 100000/-
14. మూర్కొండ చిట్టి, LOC కొత్తపేట - 150000/-
15. గుడ్ల వీరభద్రరావు మగ శిశువు, LOC చొప్పెల్ల - 350000/-

మొత్తం 2321679/- (ఇరవై మూడు లక్షల ఇరవై ఒక వేయి ఆరు వందల డబ్బై తొమ్మిది రూపాయలు) వచ్చినట్లు తెలిపారు.పేదలను అండగా నిలిచిన




ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

# పాశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల

## అమ్మవారి ఆశీస్సులు నిత్యం ప్రజలపై ఉండాలి..





రాజమహేంద్రవరం జిల్లా :నివాస్ న్యూస్ ప్రతినిధి రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం, ముగ్గళ్ళ గ్రామంలో కొలువైవున్న పాశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు..ఈ జాతర మహోత్సవానికి ముఖ్య అతిధులుగా రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ గారు, నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారు పాల్గొన్నారు.. అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు కరుణా కటాక్షాలు నిత్యం ప్రజలపై ఉంటూ ప్రజలందరూ పిల్లా పాపలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు భక్తులు పాల్గొన్నారు..

# పవన్ కల్యాణ్ సినిమా విడుదలకు ఎటువంటి ఆటంకాలు ఉండదు,






రాజమహేంద్రవరం జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి మే 24,పవర్ స్టార్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ఏపీలో విడుదల సమయంలో థియేటర్ల బంద్ ఉండదని జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి, డిస్ట్రిబ్యూటర్,ఎగ్జిబిటర్ అనుశ్రీ సత్యనారాయణ చెప్పారు.సాయికృష్ణ థియేటర్ లో శనివారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడుతూ థియేటర్లబంద్ అనేది నైజాం సమస్య అని ఏపీలో పవన్ కల్యాణ్ సినిమా విడుదలకు ఎటువంటి ఆటంకాలు, థియేటర్ల బంద్ ఉండదని స్పష్టం చేశారు. సినిమాల నిర్మాణ వ్యయం పెరిగిపోయిందని, సొమ్ములన్నీ హీరోలు.. టెక్నీషియన్లు వద్దనే ఉంటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. సినిమా నిర్మాణ వ్యయం పెరిగిపోవడం వల్ల డిస్ట్రిబ్యూటర్స్. బయ్యర్లు. ఎగ్జిబిటర్లు... తీవ్రంగా నష్టాలకు గురవుతున్నారని అనుశ్రీ సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేశారు.పుష్ప-2 లాంటి బ్లాక్ బస్టర్ హిట్ టాక్ వచ్చిన సినిమాను కొనుగోలు చేసిన డిస్ట్రిబ్యూటర్లకు నష్టం వచ్చిందని ఆయన అన్నారు. ఒకప్పుడు హీరోలు ఏడాదికి రెండు సినిమాలు తక్కువ బడ్జెట్ లో చకచకా చేసుకు వెళ్ళేవారని,పాన్ ఇండియా పిచ్చితో హీరోలు భారీ బడ్జెట్ సినిమాలు రెండేళ్లకు ఒకటి చేయడం వల్ల నిర్మాణ వ్యయం పెరిగి పోతుందని, జిల్లాల్లో కొనుగోలు చేసిన డిస్ట్రిబ్యూటర్లకు ఆ డబ్బు రావడం లేదని ఆయన తెలిపారు.రాజమౌళి లాంటి స్టార్ డైరక్టర్లు ఇద్దరు పెద్ద హీరోలతో మూడేళ్ల పాటు సినిమా చేసి నిర్మాణవ్యయం పెంచారని ఈ ఇద్దరు హీరోలు మూడేళ్ల పాటు వేరే సినిమాలు చేయలేదని,అయినా ఆ హీరోలకు మూడేళ్లకు సరిపడా రెమ్యూనరేషన్ ఇస్తారని, డైరెక్టర్ కూడా పెద్ద మొత్తంలో తీసుకుంటాడని,ఇంత భారీ బడ్జెట్తో తీసిన సినిమాను కొనుగోలు చేసే డిస్ట్రిబ్యూటర్లు, వారికి అడ్వాన్స్ లు చెల్లించే ఎగ్జిబిటర్లు పెట్టుబడి రాక నష్టపోతున్నారని అనుశ్రీ సత్యనారాయణ చెప్పారు. 365 రోజులూ థియేటర్లు నడిపే ఎగ్జిబిటర్లు నిర్వాహణ ఖర్చులు కూడా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అందుకే తాము తూర్పుగోదావరిజిల్లాలో థియేటర్లు బంద్ చేయాలని అనుకున్న మాట నిజమేనని అయితే పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా సమయంలో బంద్ చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది జనవరిలో వెంకటేష్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా తప్ప ఇంతవరకు ఏ ఇతర పెద్ద హీరోల సినిమాలు విడుదల కాలేదని, దీంతో థియేటర్లు నిర్వహించే ఎగ్జిబిటర్లకు ఆదాయం లేదని నిర్వాహణ ఖర్చులు కూడా రావడం లేదని ఆయన అన్నారు.పైగా ఇతర రాష్ట్రాల్లో 8 వారాల తర్వాత ఓటీటీ లో సినిమా విడుదల చేయాలని నిబంధనలు ఉంటే మన రాష్ట్రంలో మూడు వారాలకే ఓటీటీ లో సినిమా విడుదల చేస్తున్నారని దీంతో ఇది థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య పడిపోతోందని అనుశ్రీ సత్యనారాయణ వివరించారు. అగ్రహీరోల కొత్త సినిమాలు విడుదల సమయంలో టిక్కెట్ల ధరలు పేంచాలని అడుగుతారని కాని థియేటర్లకు అద్దె పెంచరని ఆయన విచారం వ్యక్తం చేశారు.ఇకనైనా నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లకు సరైన న్యాయం చేయాలని ఆయన కోరారు.

# జిల్లా పరిధిలోని సముద్రతీర ప్రాంతాలలో డ్రోన్ లతో నిఘా



బాపట్ల:నివాస్ న్యూస్ ప్రతినిధియాత్రికుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సముద్రతీర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో పోలీస్ అధికారులు శనివారం బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం బీచ్ లలో, వాడరేవు సముద్రతీర ప్రాంతాలలో డ్రోన్ లను ఎగురవేసి పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లలో ఆహ్లాదకరంగా గడిపేందుకు చుట్టుపక్క ప్రాంతాల నుండే కాక ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి యాత్రికులు వస్తుంటారన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కనుక యాత్రికులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాత్రికుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అలాగే అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డ్రోన్లను సముద్ర తీరాలలో ఎగరవేసి వాటి ద్వారా యాత్రికులు ఎవరైనా ఎక్కువ లోతుకు వెళు తున్నట్లయితే వారినిగుర్తించి హెచ్చరించడం, ఎవరైనా ప్రమాదా నికి గురి అయినట్లయితే వెంటనే గజఈతగాళ్లు, అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసులనుఅప్రమత్తంచేసివారిని కాపాడడం, యాత్రికులకు, మహిళలకు అసౌకర్యం కలిగించే ఆకతాయిలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, సముద్రతీర పరిసర ప్రాంతాలలో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్య కలాపాలను కట్టడిచేసేందుకు డ్రోన్ లను వినియోగిస్తున్నామని తెలిపారు.యాత్రికులు పోలీస్శాఖ సూచనలను పాటిస్తూ ఆహ్లాదకరంగా గడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.పోలీస్శాఖచేసేసూచనలు యాత్రికుల రక్షణ కోసమేనని గ్రహించి పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.


# జిల్లా పరిధిలోని సముద్రతీర ప్రాంతాలలో డ్రోన్ లతో నిఘా

బాపట్ల: నివాస్ న్యూస్ ప్రతినిధియాత్రికుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సముద్రతీర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో పోలీస్ అధికారులు శనివారం బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం బీచ్ లలో,వాడరేవు సముద్రతీర ప్రాంతాలలో డ్రోన్ లను ఎగురవేసి పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లలో ఆహ్లాదకరంగా గడిపేందుకు చుట్టుపక్క ప్రాంతాల నుండే కాక ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి యాత్రికులు వస్తుంటారన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కనుక యాత్రికులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుం టున్నామన్నారు. యాత్రికుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అలాగే అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రోన్ లను సముద్ర తీరాలలో ఎగరవేసి వాటి ద్వారా యాత్రికులు ఎవరైనా ఎక్కువ లోతుకు వెళుతున్నట్లయితే వారిని గుర్తించి హెచ్చరించడం, ఎవరైనా ప్రమాదానికి గురి అయినట్లయితే వెంటనే గజఈతగాళ్లు, అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసులను అప్రమత్తం చేసి వారిని కాపాడడం, యాత్రికులకు, మహిళలకు అసౌకర్యం కలిగించే ఆకతాయిలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, సముద్రతీర పరిసర ప్రాంతాలలో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడిచేసేందుకు డ్రోన్ లను వినియోగిస్తున్నామని తెలిపారు. యాత్రికులు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ఆహ్లాదకరంగా గడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ చేసే సూచనలు యాత్రికుల రక్షణకోసమేనని గ్రహించి పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.


# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అమరావతిలో ఏర్పాటు చేయాలి

## - కె.వి.పి.ఎస్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి



విజయవాడ,నివాస్ న్యూస్ ప్రతినిధి దూర విద్యలో వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అమరావతిలో ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంఢ్ర మాల్యాద్రి ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే ఈ విశ్వవిద్యాలయాన్ని ఏపీలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మాల్యాద్రి ప్రభుత్వానికి సూచించారు. 1982లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పడింది. మొదటిసారి నాగార్జునసాగర్ లో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తర్వాత ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో స్థలం కేటాయించి విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపును తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యా సేవలు అందిస్తుంది. రాష్ట్ర విభజన అయిన తర్వాత పదేళ్లు కూడా పూర్తయిన నేపథ్యంలో విభజన చట్టంలో ఉన్న అంశాలు ప్రకారం ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి హైదరాబాదులో ఉన్న విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం లేదు. దీనివల్ల 35 నుంచి 40 వేల మంది విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలో 76 సెంటర్లలో వివిధ కోర్సుల్లో విద్యా బోధన చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది శుభ సూచకం .అయితే ఈ విశ్వవిద్యాలయాన్ని విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనంలో ఏర్పాటు చేయాలని ఆంఢ్ర మాల్యాద్రి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు విశ్వవిద్యాలయానికి రావాలన్న విజయవాడ ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఆయన సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఆ స్మృతి వనంలో నిర్మించి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయటం అక్కడ కావలసిన సదుపాయాలను కల్పించడం ద్వారా బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కార్యకలాపాలను అంబేద్కర్ స్మృతి వనం నుంచి కొనసాగించవచ్చని ఆయన సూచించారు. దీనివల్ల అంబేద్కర్ కు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి గౌరవం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కార్యకలాపాలను ఓఎస్డిగా ఉన్న డాక్టర్ వెలగా జోషి అమరావతి నుంచి పర్యవేక్షణ చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలావీరాంజనేయ స్వామి లకు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ మాల్యాద్రి ప్రత్యేకంగా లేఖలు రాయడం జరుగుతుంది..

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

సంతకవిటి నివాస్ న్యూస్ ప్రతినిధి ఒక విద్యుత్ స్తంభాన్ని ట్రాక్టర్ ఢ కొనడంతో మూడు స్తంభాలు నేలకొరిగాయి. ఈ సమయంలో దగ్గరిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండలంలోని కృష్ణంవలస గ్రామంలో శనివారం విద్యుత్ స్తంభాన్ని టాక్టర్ ఢ కొనడంతో చిన్నవీధికి చెందిన మూడు విద్యుత్ స్తంభాలు నేలపై విరిగిపడ్డాయి. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వీధిలో నుంచి ఎవరూ బయటకు రాకపోవడంతో ఎటువంటి ప్రమాదమూ జరగలేదు. 30ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు ఒకసారి ట్రాక్టర్ ఢ కొనడంతో ఇంటిని ఆనుకుని పడిపోవడంతో ప్రజలు భయాందోళన చెందారు. కొంతమంది యువకులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో ఎటువంటి ప్రాణ నష్టమూ జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే



ఢ కొన్ని ట్రాక్టర్ డ్రైవర్ పరారయ్యాడు. దీంతో విద్యుత్ శాఖ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని పనులు ప్రారంభించారు. అయితే మండలంలో అసలు నూతన విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని స్థితిలో విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.మండలంలోని 34 పంచాయతీల్లో విద్యుత్ స్తంభాలన్నీ మూలకు చేరాయి.

# కడపజిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి

## చనిపోయిన వారందరూ బద్వేల్ వాసులే

## కడప రిమ్స్ లో బాధితులను పరామర్శించిన టిడిపి వైసిపి నాయకులు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ తో ఫోన్లో మాట్లాడిన రెండు పార్టీల నాయకులు













బద్వేలు. నివాస్ న్యూస్ ప్రతినిధి కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఒక చిన్నారి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బద్వేల్ నియోజకవర్గం చింత పుతాయపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మరికొందరికి గాయాలయ్యాయి. వీరందరినీ కడప రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. రోడ్డు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి గారు హుటాహుటిన కడప రిమ్స్ కి వెళ్లారు. మృతి చెందిన శ్రీనివాసులు భౌతికాయని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మిగతా వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. అక్కడికక్కడే కడప జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. మృతి చెందిన వారికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధ

కడప జిల్లా గువ్వల చెరువు ఘాట్ దగ్గర లారీ కారు ను డీ కొట్టిన సంఘటనలో బద్వేల్ మున్సిపాలిటీ చింతపూతయ పల్లె కి చెందిన శ్రీకాంత్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి సునీత అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది వారి తో పాటు వారి వదిన పిల్లలు ఇద్దరు కూడా మృతి చెందడం జరిగింది వీరి బంధువులు మరో ఇద్దరు గాయపడటం జరిగింది.ఇది తెలిసిన వెంటనే గౌరవ బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డా.దాసరి సుధ మేడం గారు హుటా హుటిన కడప రిమ్స్ దగ్గరకు వెళ్ళి మొదటగా గాయమైన వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ కు సూచించారు అనంతరం మార్చురీ కి వెళ్ళి వారి భౌతికకాయాన్ని సందర్శించి వెంటనే పోస్టు మార్టం చేయాలని డాక్టర్స్ కు సూచించడం జరిగింది.అనంతరం పోలీస్ లతో మాట్లాడి వెంటనే కేసు నమోదు చేయాలని సూచించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చడం జరిగింది .

# ప్రధాన డ్రైనేజీ పూడిక తీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి



బాపట్ల :నివాస్ న్యూస్ ప్రతినిధి, పురపాలక సంఘ పరిధిలో మచ్చావారి పాలెం వద్ద నిన్నటి నుండి చేపట్టిన ప్రధాన డ్రైనేజీ పూడిక తీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. డ్రైనేజీ నందు అధికంగా పేరుకుపోయిన గుఱ్ఱపడెక్క ను తొలగించడం జరుగుతుంది.శానిటరీ శానిటరీ ఇన్స్పెక్టర్ వారు మరియు మునిసిపల్ ఇంజనీర్ వారు సమిష్టి సమన్వయంతో నిరంతరం పర్యవేక్షించి డ్రైనేజీ పుడిక తీత పనులను పూర్తి చేయాలని సూచించారు.అలాగే సూర్యలంక రోడ్డు శ్రీ చైతన్య కాలేజీ వద్ద నుండి ఎ.జికాలేజీ వరకు చేపట్టిన డ్రైనేజీ పూడిక పనులు మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథ రెడ్డి స్వయంగా పరిశీలించారు.అనంతరం సూర్యలంక రోడ్ లోని అన్నక్యాంటీనును పరిశీలించినఅయన రికార్డులను పరిశీలించారు. అక్కడికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి కల్పించిన సౌకర్యాలను గురించి మాట్లాడారు.అనంతరం ఉప్పరపాలెం రోడ్ లోని పాత తహసిల్దారు వారి గృహ సముదాయ స్థలాన్ని పరిశీలించారు.గత కొన్ని సంవత్సరాలుగా పాడు పడిపోయిఉన్నసదరు స్థలాన్నిబాగుచేయుపనులను పరిశీలించారు.వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణా ఉన్నారు.

# బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షోను ప్రారంభించిన జోయాలుక్కాస్.




విజయవాడ నివాస్ న్యూస్ ప్రతినిధి భారతదేశం- వరల్డ్స్ ఫేవరెట్ జ్యువలర్ జోయాలుక్కాస్, విజయవాడలో నవీకరించబడిన షోరూంలో అధికారికంగా తమ బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షోను ప్రారంభించింది- నగర జ్యువలరీ దృశ్యం అద్భుతంగా మళ్లీ వచ్చిందని ఇది సూచిస్తోంది. గొప్ప పునః ప్రారంభోత్సవం సంబరంలో భాగంగా ప్రారంభించబడిన ఈ షో పోషకులకు ప్రీమియం డైమండ్ జ్యువలరీలో కట్ మరియు అన్ కట్ డైమండ్ మరియు అరుదైన మరియు ప్రత్యేకమైన కలక్షన్స్ యొక్క అద్భుతమైన శ్రేణిని అందిస్తోంది. సొగసుదనం, వ్యక్తిగతత్వం సంబరం చేయడానికి రూపొందించబడిన బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో శాశ్వతమైన సౌందర్యానికి మరియు ఆధునికమైన కళాపనిత నానికి ఒక నివాళి. సంబరంలో భాగంగా, జోయాలుక్కాస్ రూ. 1 లక్ష లేదా ఎక్కువ విలువైన డైమండ్ జ్యువలరీ ప్రతి కొనుగోలు పై షాపర్స్ కు ప్రతి కొనుగోలు పై తప్పనిసరిగా బహుమతితో పాటు 1 గ్రా గోల్డ్ కాయిన్ అందిస్తోంది. ప్రతి కొనుగోలుకు మరింత మెరుపును చేర్చడానికి మరియు జ్యువలరీ ప్రేమికుల కోసం షోరూం మళ్లీ ఏర్పాటైందని జ్ఞాపకానికి గుర్తుగా ఈ పరిమిత సమయం ఆఫర్లు రూపొందించబడ్డాయి.

జాయ్ అలుక్కాస్, జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, ఇలా అన్నారు:" ద బ్రిలెయెన్స్ డైమండ్ జ్యువలరీ షో అనేది విజయవాడలో మా విలువైన పోషకులకు మాదైన శైలిలో తెలియచేసే కృతజ్ఞతలు. మా శ్రేష్టత వారసత్వాన్ని ప్రదర్శించే ప్రత్యేకమైన డిజైన్లు మరియు ఆలోచనాత్మక మైన ఆఫర్లతో మేము ప్రత్యేకమైన అనుభవాన్ని రూపొందిం చాము. మాతో కలిసి సంబరం చేయడానికి ప్రతి ఒక్కర్ని మేము ఆహ్వానిస్తున్నాం మరియు అన్వేషించవలసిందిగా కోరుతున్నాం." షో ప్రాధాన్యతను సంతరించుకున్న నేపథ్యంలో, విజయవాడలో కొత్తగా రూపొందించబడిన షోరూం మూడు అందంగా రూపొందించబడిన


అంతస్థులలో సొగసైన మరియు విలాసవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది, ఇక్కడ కావలసినంత పార్కింగ్ స్థలం, విశాలమైన ఇంటీరియర్లు మరియు ప్రపంచ స్థాయికి చెందిన సేవలు అందుబాటులో ఉన్నాయి. బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో ఇప్పుడు విజయవాడలోని జోయాలుక్కాస్ లో సందర్శకులు అందరికీ అందుబాటులో ఉంది.

# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!




సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహణ ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?



బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హోస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ -3రని హోస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి -కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'



'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్పీ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ - మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఫ్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి - వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

# నివాస్ సినిమా న్యూస్



ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్